## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి


కండువా వేసి ఆహ్వానిస్తున్న ఒంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి శుక్రవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి బిఆర్ఎస్‌లోకి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆహ్వానించారు. వారితోపాటు కుమ్మరి రమేష్, పడాలపల్లి బలరాంరెడ్డి, జెండపల్లి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణగౌడ్, సీనియర్ నాయకుల కృష్ణారెడ్డి, తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు సతీష్‌చారి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు నారాయణ, వెంకటేష్ యాదవ్, ముజీబ్, జయరాములు, తదితరులున్నారు.

# ఏడుపాయల్లో ముగిసిన శరన్నవ రాత్రోత్సవాలు

- రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మ
- పల్లకి మోసిన మదన్ రెడ్డి.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి
- కొనసాగుతున్న మంజీర వరద


ఆలయం వద్ద ఉధృతంగా ప్రవాహిస్తున్న మంజీర వరద

పాపన్నపేట, అక్టోబర్ 3(ఆంధ్రప్రభ): ఏడుపాయల్లో గురువారం దేవి శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా ముగిసాయి .చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఉదయం ఏడుపాయల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రాల మధ్య వన దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని, పల్లకిపై ఉంచి సుహాసిని రెడ్డి, మదన్ రెడ్డిలతో పాటు భక్తులు పల్లకి మోస్తూ,గోకుల్ షెడ్డు నుండి రాజగోపురం వరకు ఊరేగించా రు.అనంతరం గంగమ్మకు పూజలు చేసి, మంజీర నదిలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేసి. నిమజ్జనం చేశారు.

**పోటెత్తిన భక్తులు**

శరన్నవ రాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను ఏడుపాయలకు తీసుకొచ్చి, శుక్రవారం మంజీర నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఏడుపాయల జన సంద్రంగా మారింది. రెండవ బ్రిడ్జిపై ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో వాహనాలకు అంతరాయం ఏర్పడింది. వలువురు భక్తులు సెల్ఫీలు దిగుతు సందడి చేశారు. పావన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ దగ్గరుండి ట్రాఫిక్ క్లియరెన్స్ చేశారు. భక్తులు రాజ గోపురం లోని దుర్గమ్మను దర్శించుకొని పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**వరద తగ్గ మంజీర**

మంజీర వరదలు శుక్రవారం కూడా, భారీగా కొనసాగుతున్నాయి. సింగూరు నుంచి ఉదయం 88,827 క్యూసెక్కుల నీటిని వదలగా, సాయంత్రానికి 15,749 క్యూసెక్కులకు తగ్గించారు. అయినప్పటికీ సాయంత్రం దుర్గమ్మ ఆలయం ముందు నుండి మంజీర వరదలు భారీగా ప్రవహిస్తున్నాయి.

## బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా


రాజీనామా లేటర్‌పై సంతకం చేస్తున్న మురళి పంతులు

పెద్దశంకరంపేట, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అసూరు మురళి పంతులు శుక్రవారం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలకు లేఖలను పంపినట్లు వివరించారు. తన వ్యక్తిగత కారణాలవల్ల పెద్దశంకరంపేట పట్టణ పరిస్థులని దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి పెద్దశంకరంపేట ప్రజలకు సేవలను అందించే అవకాశాన్ని కల్పించినందుకు బిఆర్ఎస్ పార్టీకి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన రాజీనామా లేఖను ఆమోదించి పార్టీ బాధ్యతల నుండి తప్పించాలని కోరారు..

# రైతు ఆత్మహత్యా యత్నం

- ఇంటికి దారి ఇవ్వకపోవడంతో మనస్థాపం

మెదక్(ప్రతినిధి, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): ఇంటికి వెళ్లడానికి దారివ్వడం లేదనే మనస్థాపంతో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండల పరిధిలోని వాడి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుడుపల్లి సుభాష్‌రెడ్డి అనే వ్యక్తి ఉమ్మడి కుటుంబం విడిపోగా తన ఇంటికి దారి వదలాలని గత ఐదు సంవత్సరాల కోరుతూ పలువార్లు గ్రామస్తుల సమక్షంలో పంచాయితీ నిరహించారు. పెద్దలు చెప్పినప్పటికి దారి వదలకపోవడంతో ప్రజావాణిలో కలెక్టర్‌కు, పంచాయతీ శాఖ అధికారికి, మెదక్ డీఎస్పీ, రూరల్ సిఐలకు అనేక మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పరిస్థితులు లేవని చెప్పారు. రెండు నెలల క్రితం జిల్లా పంచాయతీ శాఖ అధికారి సర్వే కోసం గ్రామానికి వెళ్లగా గ్రామస్తులు సమస్యలు పరిష్కరించు కుంటామని అధికారికి తెలిపారని, ఇంతవరకు తనకు దారి సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై సుభాష్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం సుభాష్ రెడ్డి ని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.


ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు

## ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు..


మృతి చెందిన చందర్

పాపన్నపేట, అక్టోబర్ 3(ఆంధ్రప్రభ): ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అబ్లియాతండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గిరిజన తండాకు చెందిన లునావత్ చందర్(36) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు.గురువారం ఉదయం చేపలు పట్టేందుకు పాతలింగాయిపల్లి శివారులో ఉన్న పెద్ద చెరువు వద్దకు వెళ్లి చేపల కోసం వల వేసి ఇంటికి వచ్చాడు.మళ్లీ సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి వలలో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అక్కడే ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.చెరువులో గాలించగా ఆచూకీ లభించలేదు.అప్పటికే రాత్రి కావడంతో శుక్రవారం గాలించగా మృతదేహం లభ్యమైంది.మృతుడి భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు

- మహంకాళి దేవాలయం నుంచి ప్రధాన రహదారి గుండా పద సంచలన్ శోభాయాత్ర
- పూర్ణ గణవేష్‌తో ఐదు వందల మంది స్వయం సేవక్‌లు


ర్యాలీగా వెళ్తున్న స్వయంసేవకులు

తూప్రాన్, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : తూప్రాన్ పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్వయం సేవక్‌లు వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డాక్టర్ హెడ్గేవార్, గురుజీ, భారత మాత చిత్ర పటాలను రథం పై పెట్టి, భగద్వజం ముందు పెట్టి బ్యాండ్ ఘోష్ వాయిద్యం తో లెఫ్ట్ రైట్ అంటూ పూర్ణ గణవేష్‌తో కథం కదం కలిపి చేయి చేయి కలిపి ఎడుమ చేతిలో దండ, తలపై తొలి పదవేశ్, షూ, సాక్స్, కాకి ప్యాంట్, వైట్ చొక్కా ధరించి పూర్ణ గణవేష్‌తో దాదాపు ఐదు కిలోమీటర్ల మేర పద సంచలన్ శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా మహంకాళి దేవాలయం నుంచి ప్రారంభమైన పదసంచాలం శోభాయాత్ర జాతీయ రహదారి గుండా బస్టాండ్, పోలీస్ స్టేషన్ మీదుగా సాయిబాబ దేవాలయం, బోయి బస్తీ, గాంధీ నగర్, జండా చౌరస్తా, క్రిది వాడ, గీతా మందిరం, అభ్యాస స్కూల్, వివేకానంద నగర్ కాలనీ, కేశవ నగర్ కాలనీ, సుష్మా హాస్పిటల్, సాయిబాబ ట్రస్ట్, మంజీర బ్యాంక్, ఆయుర్వేద ఆసుపత్రి, మోర్ సూపర్ మార్కెట్, శబరి ట్రేడర్స్, శివాజీ మహరాజ్ విగ్రహం, నర్సాపూర్ చౌరస్తా, శివాలయం, మున్సిపల్ ఆఫీస్, హైస్కూల్, నలంద కళాశాల, ఎమ్మార్వో కార్యాలయం నుండి తిరిగి మహంకాళి దేవాలయం వరకు పెద్దసంచాలన్ శోభాయాత్ర కొనసాగింది. తూప్రాన్ ఎస్ఐ శివానందం, యాదగిరిల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మామిడి నివేదన, స్వామి, ఏపూరి రాజు బయ్యా, తాటి వెంకటేష్, రామునిగారి అశోక్ కుమార్‌గౌడ్, తాటి విఠల్, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, బొడ్డు శ్రీహరి, బండారు దుర్గరాజు యాదవ్, రామునిగారి మహేష్ గౌడ్, సిద్ధిరాములు యాదవ్ పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో ఘనంగా విజయదశమి ఉత్సవాలు


దసరా ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

తూప్రాన్, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో విజయ దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దుర్గాభవాని యూత్ వారు ఏర్పాటుచేసిన పటాకుల బాణాసంచా, మల్లె చెట్టు, నాగుపాము వివిధ పటాకులను పేల్చి విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ పరిసరాలకు చెందిన సుమారు 5000 మంది ప్రజలు కార్యక్రమాన్ని తిలకించారు. నిర్వాహకులు రాముని గారి చిన్న నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు దుర్గాభవాని సేవా సమితి వారి ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. అధ్యక్షులు చాడ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ ప్రజలందరూ అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తులందరికీ సుమారు 300 కిలోల పులిహోర ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామునిగారి శ్రీశైలంగౌడ్, బండారు దుర్గరాజు యాదవ్, సామల అశోక్, చిటిమిళ్ళ అనిల్ కుమార్, యూత్ సభ్యులు చిన్నలింగ్ కార్తీక్‌గౌడ్, మామిళ్ల సంతోష్, మాసాయిపేట శ్రీనివాస్ ముదిరాజ్, ఉడుత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517718 | ఇలపండ లోకనాథం |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్